
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 13 మార్చి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





బందోబస్త్ ఏర్పాట్లు పటిష్టం : ఎస్పి

ప్రజాశక్తి-నెల్లూరు :నేడు జిల్లాలో జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్త్ నిర్వహించనున్నట్లు ఎస్‌పి సిహెచ్ విజయరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు బ్రీఫింగ్ నిర్వహించి ఎన్నికలకు సంబంధించి విధి విధా నాలుపై దిశా నిర్ధేశం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ విధులకు 1340 మంది అధికారులు, సిబ్బంది 4 సెక్షన్స్ ఏపిఎస్‌పి కంపెనీలతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. 21 రూట్స్ లో 21 మొబైల్ పార్టీలు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్-24, ఎంసిసి టీమ్స్-39, స్ట్రైకింగ్ ఫోర్స్-49, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్-33 ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా క్రమ పద్ధతిలో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి

నేడు ఎంఎల్‌సి పోలింగ్..!

తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నేడు జరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేశారు. డిస్ట్రిబ్యూటర్ సెంటర్ నుంచి ఎన్నికల సామాగ్రిని సిబ్బంది ఆయా కేంద్రాలకు తరలించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల బరిలో మొత్తం 22 మంది పోటీపడుతున్నారు. టీచర్ ఎన్నికలకు ఎనిమిది మంది ఉన్నారు. ఇందులో ప్రధానంగా పిడిఎఫ్,. వైసిపి, టిడిపి మధ్య పోటీ నెలకుంది. నేటి సాయంత్రం తర్వాత బ్యాలేట్ బాక్స్‌లను చిత్తూరుకు తరలించనున్నారు.

- ఉదయం 8 నుంచి 4 గంటల వరకు ఓటింగ్
- పట్టభద్రుల బరిలో 22 మంది
- టీచర్ బరిలో 8 మంది



పి బాబురెడ్డి, పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి



మీగడ వెంకటేశ్వరరెడ్డి, పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నేడు జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఉదయం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు, నెల్లూరు నగరంలోని డి.కె.డబ్ల్యూ కళాశాలలో నెల్లూరు డివిజన్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. చక్రధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ల పరిధిలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ మార్క్ కాపీతో పాటు పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బందికి ఇచ్చారు. నేటి ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలై సాయంత్రం 4 గంటల వరకు ఉంటుం దన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో పాటు వేసవికాలం దష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లుకు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు గాను 1350 మంది పోలీసు సిబ్బందిని, 1729 మంది పోలింగ్ పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన పెన్నుతో మాత్రమే మార్క్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియను పారదర్శంగా సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడంతో పాటు సూక్ష్మ పరిశీలకులను నియ మించారు. ఓటర్లందరికి ఓటరు స్లిప్స్‌ను పంపిణీ చేశారు. ఓటరు ఓటు వేసేందుకు ఓటర్ స్లిప్ తో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ వంటి 12 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాల్సి వుంటుందని తెలిపారు. గుర్తించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు వెబ్ కాస్టింగ్ లైవ్ ఏర్పాటుతో పాటు అదనంగా పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. డివిజన్, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటిం గ్ విధానంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.



పోలింగ్‌కు సంబంధించి సూచనలు ఇస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

పట్టభద్రుల బరిలో 22 మంది..
టీచర్ బరిలో 8 మంది ..

తూర్పు రా యలసీమ ఎంఎల్‌సి ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కోసం 22 మంది అభ్యర్థులు టీచర్స్ కోసం 8 మంది అభ్యర్థులు పోటీ పడుతు న్నారు. ప్రధాన పోటీ పిడిఎఫ్, వైసిపి, టిడిపి మధ్య నెలకొంది. పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిగా మీగడ వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లాకు చెందిన కంచర్ల శ్రీకాంత్ చౌదరి (టిడిపి) తిరుపతి జిల్లా కోట మండలానికి చెందిన శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్నాటి (వైసిపి), తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి దయాకర్ రెడి తరపున ఎస్.జగదీశ్వర నాయుడు నామినేషన్ దాఖలు చేశారు. (బిజెపి) టీచర్స్ ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థిగా పి. బాబురెడ్డి వైసిపి నుంచి చంద్రశేఖర్ రెడ్డి పర్వత రెడ్డి పోటీలో ఉన్నారు.

పోలింగ్ నిర్వహణకు పటిష్ట చర్యలు

కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియను పారదర్శంగా సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవడంతోపాటు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించన్నుట్లు జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. జిల్లాలో ఈ నెల 13వ తేదీన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుచున్న నేపథ్యంలో ఆదివారం డికెడబ్ల్యు కళాశాలలో నెల్లూరు డివిజన్‌కు సంబం ధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్స్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకొనేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అందులో భాగంగా డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ మార్క్ కాపీతో పాటు పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బందికి అందజేశామన్నారు.సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నేటి ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో పాటు వేసవికాలం దష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లుకు త్రాగునీటి సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు గాను 1350 మంది పోలీసు సిబ్బందిని, 1729 మంది పోలింగ్ పోలింగ్ సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. ఓటు హక్కును వినియోగించుకొనే సమయంలో ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన పెన్నుతో మాత్రమే మార్క్ చేయాల్సి వుంటుందన్నారు. ఓటర్లందరికి ఓటరు స్లిప్స్ ను పంపిణీ చేయడం జరిగిందని, ఓటరు ఓటు వేసేందుకు ఓటర్ స్లిప్ తో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ వంటి 12 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాల్సి వుంటుం దన్నారు. గుర్తించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు వెబ్ కాస్టింగ్ లైవ్ ఏర్పాటుతో పాటు అదనంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. డివిజన్, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నగర పాలక సంస్థ కమీషనర్ హరిత, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఆర్.డి.ఒ శ్రీ మాలోల ఉన్నారు.



అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

14న విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి -కందుకూరు


ఈనెల 14వ తేదీన విద్యుత్ అదాలత్ జరుగుతుందని, వినియోగదారులకు ఉన్న సమస్యలను తెలియజేయాలని కందుకూరు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వీరయ్య తెలిపారు. కందుకూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సమస్యలు ఉంటే 14వ తేదీ కందుకూరు పామూరు రోడ్‌లో ఉన్న తిరుమల ఫంక్షన్ హాల్లో జరిగే విద్యుత్ అదాలకు వచ్చి రిటైర్డ్ సెక్షన్స్ జడ్జి ఎన్ విక్టర్ ఇమ్మానియేల్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో తెలియజేయాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాలలో పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇంచార్జి అబ్దుల్ అజీజ్, జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వర రావు లు స్థానిక టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ప్రభుత్వం వారు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డికె మహిళా కళాశాలలో కలెక్టర్ చక్రధర్ బాబును కలిసి కొన్ని అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో నకిలీ ఓటర్లు రావటం సహజమని, ఈ ఎన్నికల్లో పదవ తరగతి కూడా చదవని వారు ఒక ప్రణాళిక ప్రకారం పట్టభద్రుల వలే దొంగ ఓటు నమోదు చేసుకున్నారని కలెక్టర్ కు తెలిపారు. అలా గుర్తించిన ఓటర్ల వివరాలు కలెక్టర్‌కు అందజేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .అనంతరం మీడియా తో మాట్లాడుతూ, పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు శాతం పెరిగితే మార్పులు ఎలా ఉంటాయో తామే చూడాలని పిలుపునిచ్చారు. టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, రాజా నాయుడు, పెంచల్ నాయుడు, సాబీర్ ఖాన్, కంటే సాయి, కనపర్తి గంగాధర్, బాలకృష్ణ చౌదరీ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలలో పరిశీలిస్తున్న టిడిపి నాయకులు



విహార యాత్రలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరులోని సంస్కృతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వెళ్లారు. వెంగమాంబ దేవస్థానం, సిద్ధేశ్వరం, భైరవకోనను విద్యార్థులు సం దర్శించారు. ఈ విహారయాత్ర కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ కోంకా చంద్రశేఖర్ ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలు మానసిక వికాసానికి తోడ్పడతాయని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ మన్నెం యల్లయ్య నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పువ్వాడి శ్రీనివాసులు, ఎఓలు రాజేష్, మోహన్ రావు, రబ్బాని, పీఈటి కోటేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగు తున్నాయి. అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు భక్తులు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపు మేరకు స్పందిస్తూనే ఉన్నారు. అందులో భాగంగా ఆదివారం కీర్తిశేషులు బీమన వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మీ కుమారుడు కుమార్తె రోషన్ పద్మావతి కాత్యాయని లు రూ.25516లు, గద్దె రామకష్ణ భార్య రాధ రూ.5,116లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఆవుల మాధవరావు, మాల్యాద్రిలకు ఆదివారం అందజేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన వ్యక్తి చికిత్స కోసం ఆర్థిక సాయం అందించిన వైనమిది.తోటపల్లిగూడూరు గ్రామానికి చెందిన ఒరుందురు హేమ కుమార్ అనే వ్యక్తి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యాడు. దాంతో విద్య పౌండేషన్ శ్రీపతి రాము ఆ వ్యక్తికీ ఆదివారం పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. క్రిమన్, భవానిశంకర్, శాంతి వర్ధన్, పవన్, దానియేలు, కెవిన్, జశ్వంత్, సందీప్, నాని, అఖిల్ , తనయ్ ఉన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. సామాగ్రితో పోలింగ్ నిర్వహణ సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు. రెవెన్యూ డివిజన్‌లో ఏడు మండలాలు ఉండగా కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి శాసనమండలికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని సిబ్బంది తీసుకొని కేంద్రాలకు చేరుకున్నారు. 15,705 మంది ఓటర్లు ఓటు హక్కు విని యోగించుకోవడానికి 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐదు మండలాలలో 10 పోలింగ్ కేంద్రాలు ఉండగా వరికుం టపాడు, కొండాపురం మండలంలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కందుకూరు టౌన్‌లో ఏడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 14705 పట్టభద్రుల ఓట్లు, 700ఉపాధ్యాయుల ఓట్లు డివిజన్‌లో ఉన్నాయి.



వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కందుకూరు : వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ఆ పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళుర్పించారు. పార్టీ అభిమానుల కరతాలధ్వనుల మధ్య పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు, పార్టీ అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. వైసిపి నాయకులు షేక్ రఫీ, వల్లూరి కోటేశ్వరరావు, ఆర్ బ్రహ్మదం, జి వెంకటారావు, ఇంటూరి మాధవరావు, కోటేశ్వరావు పాల్గొన్నారు.

నెల్లూరు:నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

తోటపల్లిగూడూరు :దేశ చరిత్రలోనే వైసిపి ప్రస్థానం చాలా ప్రత్యేకమని విజయ డైరీ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలం లో వైఎస్ఆర్సిపి 13వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. ఇసనాక రమేష్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, తలమంచి సురేంద్ర బాబు, జెడ్పిటిసి శేషమ్మ, మన్నెం చిరంజీవి గౌడ్, సంధ్యారాణి, ప్రవీణ్, తిరుపతయ్య ఉన్నారు.




తోటపల్లి గూడూరులో..

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

తోటపల్లిగూడూరు :శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

రాము గౌడ్‌కు అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జై గౌడ్ జిల్లా అధ్యక్షులుగా తోటపల్లిగూడూరు గ్రామానికి చెందిన మన్నెం రాము గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం జాతీయ అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీల నియామకం జరిగింది. నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా మన్నెం రాము గౌడ్, జిల్లా యువజన అధ్యక్షులుగా నడవల ఉదయ్ బాస్కర్ గౌడ్ లను ఎంపిక చేశారు. జై గౌడ సేన జాతియ గౌరవ అధ్యక్షులు మోర్ల కామేష్ గౌడ్, మేడ్చేల్ మల్కాజ్గిరి యువజన కార్యదర్శి వరప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి

కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పలుగ్రామాలలో ఉన్న బాధితులకు ఆదివారం ట్రస్ట్ నిర్వాహకులు ఆర్థికసాయం అంజేశారు. మండలంలోని తెల్లపాడు గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు కాకర్ల సురేష్ రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. బాలిక తండ్రి అయిన మాల్యాద్రికి నగదును అందించారు. అనంతరం ఏపినాపి గ్రామంలోని ఎస్సి కాలనీలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన పోతిపోగు మాలకొండ రాయుడుకు రూ.10వేలు, అదే గ్రామంలో గుండె జబ్బుతో బొర్రా సుజాత, నాగార్జున దంపతులు మరణించగా వారి తల్లి రవీంద్రమ్మకు రూ.20వేలు అందజేశారు. అంతరం పసిబిడ్డ తల్లి, భర్త చనిపోయి ఒంటరిగా జీవిస్తున్న నిర్మలకు రూ.5వేలు తక్షణ సహాయం కాకర్ల సురేష్ అందజేశారు. అంగవైకల్యంతో గ్రామంలో బాధపడుతున్న ముద్దా మహిధర్ పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొండయ్యను పరామర్శించి రూ.5వేలు, అదే గ్రామంలో పోతిపోగు బసవమ్మ మేకలు మరణించగా ఆమెకు రూ.10వేలు, కోటేశ్వరరావు ఇటీవల మరణించగా వారి కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో సురేష్ వెంబడి మాజీ మండల కన్వీనర్ భాష్యం నరసింహనాయుడు, చంద్రమౌళి, కొండయ్య, నల్లపనేని మహేష్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



వైసిపి ఆవిర్భవించి 12 సంవత్సరాలు మంగళవారం పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని ఎంఎల్ఎ మేకపాటి కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీస్థాయి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక అశువులు బాసిన వారి కుటుంబాలకు ఓదార్పు యాత్ర ప్రారంభించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజల వద్దకు చేరుకున్నారని తెలిపారు. ఆయన ప్రజా సమస్యలపై ఉన్న తపన, వారి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలే ఇప్పుడు ప్రజల్లో ఆయనను గుండెల్లో నిలుపుకునేలా చేశాయన్నారు. వైసిపి పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, కామాక్షయ్య నాయుడు, శివకోటారెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, వల్లభనేని రాజేంద్ర, కొండ వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, సయ్యద్‌జమీర్ తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి మండల నాయకులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని పెట్రోల్ బంక్ ఆవరణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, మనబడి నాడు-నేడు కార్యక్రమం, సచివాలయాలు, రైతు భరోసా, హెల్త్ కేంద్రాలు, గ్రామాల రూపురేఖలను మార్చాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ పలు రాష్ట్రలో మన పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, దాసరపల్లి సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిదీన్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, వార్డు సభ్యులు ఉప్పుటూరి శ్రీను, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గదియాల్చి ఎస్థాని, జిల్లా ఎన్‌డిసి డైరెక్టర్ ఖిల్జీ సలీం, మాజీ మండల కన్వీనర్ మూలే సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంగళ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదుపు తప్పి కారుబోల్తా

- తండ్రీ కొడుకులు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు



మృతుల ఫొటో (ఫైల్)

ప్రకాశం జిల్లా కనిగిరి సమీపంలో కాశిరెడ్డి నగర్ వద్ద కారు బోల్తా ఘటనలో మర్రిపాడు మండలం రాంపల్లి గ్రామానికి చెందిన నర్రా కోటేశ్వరరావు(60), కుమారుడు బ్రహ్మనాయుడు (45), అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. తల్లి సత్యవతికి తీవ్ర గాయాలయ్యాయి. వీరు గుంటూరులోని బంధువుల వివాహానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీనితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అన్నారు. ఆదివారం ఆత్మకూరులోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్‌బాబు, పరిశీలించి అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటుచేసిన కౌంటర్‌ను, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ల పరిధిలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలై సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటుతో పాటు వేసవికాలం దృష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లుకు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పోలింగ్ ప్రక్రియను పారదర్శంగా సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడంతో పాటు సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు. గుర్తించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు వెబ్ కాస్టింగ్ లైవ్ ఏర్పాటుతో పాటు అదనంగా పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు గంటలకు నమోదైన పోలింగ్ శాతం తెలియచేసే విధంగా అన్నీ ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంఎల్సి ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఓటర్లందరికీ ఓటరు స్లిప్స్‌ను పంపిణీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన పెన్ను తో మాత్రమే మార్క్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌వెంట ఆత్మకూరు ఆర్.డి.ఒ. కరుణ కుమారి, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న ఎస్ఐ రాజేష్

పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో తూర్పు రాయలసీమ పట్టభద్రులు అలాగే ఉపాధ్యాయ, ఎంఎల్సి ఎన్నికలకు సంబంధించి అధికారులు ఆదివారం పోలింగ్ కేంద్రాల వద్ద సర్వం సిద్ధం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సోమవారం జరిగే నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలకు ప్రశాంతంగా నిర్వహించేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులకు 1 బూతు, పట్టభద్రులకు 2 బూతులను ఏర్పాటు చేశారు. ఇందులో ఉపాధ్యాయులు ఓట్లు 118, పట్టభద్రులు ఓట్లు 1971 ఉన్నట్లు అధికారులు తెలిపారు. పలుమార్లు పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ శ్రీరామకృష్ణ, కావలి రూరల్ సిఐ రాజేష్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధీర్, ఆర్ఐ విష్ణు తేజ, విఆర్ఒలు తలారి శ్రీనివాసులు, సలాం, రంతుల్లా, కరిముల్లా, దేశాన్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక జెడ్పి హై స్కూల్లో సోమవారం ఎంఎల్సి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రిని తీసుకుని వారికి కేటాయించిన సంగం జెడ్పి హై స్కూల్లో పోలింగ్ కేంద్రాలకు చేరారు. మూడు పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. ఎన్నికల ఏర్పాట్లను తహశీల్దార్ లక్ష్మీ ప్రసన్న పరిశీలించి ఏర్పాట్లపై పోలింగ్ సిబ్బందితో చర్చించారు.మూడు పోలింగ్ కేంద్రాలలో 1292 మంది పట్టభద్రులు, 75మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.



మాట్లాడుతున్న హోంగార్డ్స్ డిఎస్‌పి ఎస్.చంద్రమోహన్

బాధ్యతగా విధులు నిర్వహించండి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఎల్సి ఎన్నికల విధులను సిబ్బంది బాధ్యతగా నిర్వహించాలని నెల్లూరు హోంగార్డ్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల 135, 136 బూతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగనున్న ఎన్నికలకు నాలుగు మండలాలకు ఇన్‌ఛార్జిగా పర్యవేక్షణగా నియమించారన్నారు. వచ్చేవారు పట్టభద్రులు ఉపాధ్యాయులు కావున సిబ్బంది వారితో మర్యాదపూర్వకంగా విధులను నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ముందుగా పోలింగ్ బూతులను మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 200 మీటర్లు ఎవరికి అనుమతి లేదని పరిసర ప్రాంతాలలో నలుగురు వ్యక్తులు గుమ్ముకూడ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సానా.శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, సిఐ వి.గిరిబాబు, ఎస్ఐ ఎన్.ప్రభాకర్ పాల్గొన్నారు.



ఎన్నికల కేంద్రంలో పరిశీలిస్తున్న అధికారులు

ఎన్నికల ఏర్పాట్లు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ ఆర్డబ్ల్యుఎస్ డిఇ లక్ష్మణ్ నాయక్, తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరుగు పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలతో సర్వం సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగే ఎంఎల్సి ఎన్నికలు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగునున్నాయని ఓటు కలిగిన ప్రతిఒక్కరూ గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలో ఉపాధ్యాయ ఎంఎల్సి 116 ఓట్లు, పట్టభద్రుల మొత్తం ఓట్లు 1390 ఉండగా 135 పోలింగ్ బూతులు 690, 136లో 700 మంది పట్టభద్రులు వారి ఓట్లను వినియోగించుకుంటారన్నారు. మండలంలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు తమ ఓటును ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓట్లను నిర్భయంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎన్నికల సిబ్బందికి సహకారం అందించి ఎన్నికలు సజావుగా జరిగేలా సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆటోయూనియన్ నాయకులు

కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఆటోకార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మైపాడు, నరసాపురం, గంగపట్నం ఆటో యూనియన్ సభ్యులు జనరల్ బాడీ సమావేశం గంగపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మారుబోయిన రాజా మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, పోలీస్, ఈ చలానా, ఆర్‌టిఒ దాడులు అధికంగా ఉన్నాయని వీటన్నిటిని ఎదుర్కొనే దానికి కార్మికుల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆ స్టాండ్ అధ్యక్ష, కార్యదర్శులు శాంతన్ కుమార్, బర్రె ప్రసాదు, ప్రతాప్‌లు మాట్లాడుతూ యూనిఫారం ధరించి సీరియల్ రాయాలని ఐడి కార్డ్ ధరించాలని, ప్యాసింజర్‌పై క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ప్రజాసంఘాల నాయకులు వేణు మాట్లాడుతూ 13న జరిగే ఎంఎల్సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబురెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గంగపట్నం మాజీ సర్పంచ్ ఉడతా శివ కోటయ్య మాట్లాడుతూ ఆటో యూనియన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయనీ ఆటో యూనియన్ సభ్యులకి తెలియజేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం : శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ముఖ మండపం శిఖర ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా కలిశానికి పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం ముఖ మండపానికి శిఖర ప్రతిష్ట చేశారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్లోని సంస్థ కార్యాలయంలో ఆదివారం సంస్థ సంరక్షణలో ఉన్న 22 మంది పిల్లలకు పోస్టాఫీసులో ప్రతినెలా రూ.1000 జమచేస్తున్న పాస్, పుస్తకాలను, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను వితరణ చేశారు. కార్యక్రమంలో కానూళ్ల రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కానూళ్ల రమాదేవి, డాక్టర్ కె.ఆనంద్ కుమార్, చెల్లెలు నాగేశ్వరి, శ్రీనివాసులు, సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు ఎ.లక్ష్మీ ప్రసన్న, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎస్ ప్రసాద్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని పిల్లలకు నిత్యావసర వస్తువులు బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు, నాగేశ్వరి, శ్రీనివాసులు మాట్లాడుతూ సంరక్షణ కోల్పోయిన పిల్లలను సంయుక్త సేవాసంస్థ ద్వారా ఆదుకోవడం అభినందనీయమని తెలిపారు. పిల్లలను అక్కునచేర్చుకుని చదివించి, వారి తిండికి ప్రతినెలా నిత్యావసర వస్తువులు బియ్యం అందజేయడమే కాకుండా వారి భవిష్యత్తు అవసరాల నిమిత్తం ప్రతినెలా వారి పేర్లపై తలా రూ.1000 డిపాజిట్ చేస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్ -రాధలక్ష్మీ, డాక్టర్ పద్మజకి, ఎమ్.నితిన్ కుమార్ - నిఖిలకు, సామ్ టి



సదాప్స్ -అముద సదాప్స్‌లిలకు, బెజవాడ.ప్రకాష్-శకుంతలలికు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి.ఉషారాణిలకు, పాదర్తి వెంకటేశ్వర్లు -ప్రమీలకు, కొత్త.సంజనా క్రిష్ణ (డాక్టర్ కొత్త వంశీ కృష్ణ-డాక్టర్ కొత్త అమూల్య రవి కుమార్‌ల కుమార్తె)కి, కానూళ్ల రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ టి.మాధవి లతలకు, పి.శ్రీ జనిత్ (డాక్టర్ పి.శ్రీధర్ - డాక్టర్ కె.ఝాన్సీ) హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. ఈ పిల్లలకు సంస్థ కార్యాలయంలో ప్రతిరోజూ సాయంత్రం ట్యూషన్ క్లాసులు నిర్వహించడమే కాకుండా ప్రతి ఆదివారం శాస్త్రీయ నృత్య శిక్షణ ఇస్తున్నామన్నారు.